# ప్రత్యామ్నాయం తప్పదా?

## 74 ప్రాంతాల్లో గణేష్ నిమజ్జన కొలనులు

గ్రేటర్‌లో 74 ప్రాంతాల్లో నిమజ్జనం కోసం జిహెచ్ఎంసి సన్నద్ధమవుతోంది. ట్యాంక్‌బండ్, హుస్సేన్‌సాగర్‌ల చుట్టూ క్రేన్‌ల జాడ కనిపించడమే లేదు. ఎక్కడి కక్కడే నిమజ్జం చేసుకోవాలంటూ ప్రభుత్వం చెబుతుండడంతో సామూహిక నిమజ్జనం పై సందేహాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే గణేష్ ఉత్సవాలు 5వ రోజుకు చేరడంతో గ్రేటర్ హైదరాబాద్‌లో నిమజ్జనం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల దిశగా జిహెచ్ఎంసి యత్నిస్తోంది. ఇందుకోసం ఇప్పటికే 74 చోట్ల పోర్టబుల్ ఎక్స్‌కవేటెడ్ పాండ్స్‌ను నిమజ్జనం కోసం సిద్ధం చేస్తోంది. ఇటు రాష్ట్ర సర్కారు అటు న్యాయ స్థానాలు హుస్సేన్‌సాగర్ జలాల కలుషితం కాకుండా చూద్దామని చెబుతుండడంతో ప్రత్యామ్నాయాలు తప్పని సరి అవుతోంది. కొన్నిచోట్ల కాస్త పెద్ద స్థాయిలో 22 ఎక్స్‌కవేటెడ్ కొలనులనూ, మరో 24 చోట్ల కాస్త చిన్న స్థాయిలోనూ మినీ నిమజ్జన కొలువులను ఏర్పాటు చేస్తున్నారు. చిన్న కొలునుల్లో కనీనం 1.35 మీటర్ల నుండి 1.50 మీటర్ల లోతు 10 అడుగుల వెడల్పు 30 అడుగులు పొడవు ఉండేలా నిమజ్జన కొలువులను జిహెచ్ఎంసి ఏర్పాటు చేయిస్తోంది. ట్యాంక్‌బండ్‌కు తీసుకువచ్చే గణనాథులను గమనంలో ఉంచుకుని ఇందిరాపార్కు వద్ద ఒక భారీ స్థాయి కొలనును ఏర్పాటు చేస్తున్నారు. కొలనులు ఎక్కడెక్కడ సిద్ధం చేస్తున్నారో తెలిసేలా చూస్తామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకైతే అంబర్ పేట్ స్టేడియం, చిలకలగూడ మున్సిపల్ గ్రౌండ్, ఎంటిఆర్ గార్డెన్ తదితర చోట్ల ఏర్పాటు చేశారు.

(ప్రభాతవార్త - హైదరాబాద్)



**మహా దర్శనం**

**తిలకించి.. పులకించిన భక్తులు**

ఖైరతాబాద్‌లో కొలువైన 50 అడుగుల శ్రీ పంచముఖ లక్ష్మీ మహాగణపతి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. ఆదివారం ఉదయం నుంచే సందర్శకులు వెల్లువలా తరలివచ్చారు. స్వామివారిని కనులారా తిలకించి పులకించారు. అయితే వీకెండ్ కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. ఖైరతాబాద్ చరిత్రలోనే మొదటిసారి మట్టి విగ్రహాం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. కుటుంబ సమేతంగా వేలాదిగా తరలిరావడంతో క్యూలైన్‌లు కిటకిటలాడాయి.వీఐపీల సందర్శనలేని సమయంలో వీఐపీ క్యూలైన్లో సాధారణ భక్తులకు అవకాశం కల్పించారు. వీరిని అదుపు చేయడం కోసం పోలీసులు అష్టకష్టాలు పడ్డారు. భక్తుల రద్దీ దృష్ట్యా సాయంత్రం జరగాల్సిన సాంస్కృతిక కార్యక్రమాలు రద్దు చేశారు. (ప్రభాతవార్త - హైదరాబాద్)

# ప్రారంభమైన వినాయక నిమజ్జన సందడి

### బేబీ పాండ్స్‌కు తరలిపోతున్న గణేశులు.. మట్టి విగ్రహాలకు పెరిగిన ప్రాధాన్యత



ధర్నాచౌక్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: నగర ప్రజలు ఆనందంగా ఎదురు చూసేది, ఇటు పోలీస్ శాఖకు నిద్ర లేకుండా చేసేది వినాయక నిమర్జన కార్యక్రమం. వినాయకచవితి పండుగ అయిన మూడవరోజు నుండే విగ్రహాల నిమర్జనంతో ట్యాంక్‌బండ్ రోడ్డు సందడిగా ఉంటుంది. వినాయక్ సాగర్‌లో వినాయక నిమర్జనానికి ఈ సంవత్సరం హైకోర్టు అనుమతి ఇవ్వకపోవటంతో ప్రభుత్వం పలుచోట్ల బేబీ పాండ్స్‌ను ఏర్పాటుచేసిన సంగతి తెలిసినదే. ఆదివారం ఐదవరోజు అవటంతో బేబీ పాండ్స్‌కు వినాయక విగ్రహాలు వందలాదిగా తరలి వచ్చాయి. ట్యాంక్‌బండ్‌పైకి వచ్చే విగ్రహాలను పోలీసులు తిరిగి పంపిస్తూ ఉండటంతో చిన్న విగ్రహాల నుండి పెద్ద విగ్రహాల వరకు బేబీ పాడ్స్‌లోనే నిమర్జనం చేస్తున్నారు. బేబీ పాండ్స్‌లో విగ్రహాల నిమర్జనానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

**తగ్గిన విగ్రహాలు:** గతంతో పోలిస్తే నగరంలో విగ్రహాల సంఖ్య గణనీయంగా తగ్గిందని సమాచారం. గత రెండు సంవత్సరాలు కరోనా కారణంగా వినాయక ఉత్సవాలకు ఆటంకం ఏర్పడిన విషయం తెలిసినదే. 2019 తరువాత ఈ సంవత్సరమే నగరానికి వినాయకచవితి ఉత్సవ శోభ సంతరించుకుందని చెప్పాలి. 2019 తో పోలిస్తే 2022 లో విగ్రహాలు దాదాపు 30 శాతం తగ్గాయని అధికారుల అంచనా.

**మట్టి గణపతులకు పెరిగిన ప్రాధాన్యత:** రసాయన రంగులతో, పిఓపీతో చేసిన విగ్రహాలు వద్దు, మట్టి విగ్రహాలనే పూజిద్దామంటూ అటు ప్రకృతి ప్రియులు, ఇటు ప్రభుత్వం చేసిన విస్తృత ప్రచారంతో ఈ సంవత్సరం మట్టి గణపతులకు ప్రాధాన్యత పెరిగింది.

**ప్రజల సహకారం బాగుంది:** గాంధీనగర్ సీఐ, మోహన్‌రావు: మట్టి విగ్రహాలనే పూజించండి అంటూ పోలీస్‌శాఖ ద్వారా చేసిన సూచనలకు ప్రజలు కూడా సహకరిస్తున్నారు. ఎక్కువగా మట్టి విగ్రహాలనే పెట్టి పూజలు చేస్తున్నారు. అదే విధంగా వినాయకసాగర్‌లో నిమర్జనంకు హైకోర్టు అనుమతి ఇవ్వక పోవటంతో నిమర్జనం కోసం బేబీ పాండ్స్ ఏర్పాటుచేయటం జరిగింది. ప్రజలు కూడా మాతో సహకరిస్తూ బేబీ పాండ్స్‌లోనే నిమర్జనం చేస్తున్నారు. ఎన్ని విగ్రహాలకైనా ఇబ్బంది లేకుండా నిమర్జనం చేసేందుకు కావల్సిన ఏర్పాట్లు చేశాము.

**నిమర్జనం ఖర్చు చాలా తగ్గింది : శ్రీకాంత్, మండప నిర్వాహకులు**

మేము చిక్కడపల్లి స్ట్రీట్ నెంబర్ 2 లో గత అనేక సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తూ ఉన్నాము. గతంలో పిఓపీ విగ్రహాలు పెట్టే వారం. కానీ ఇప్పుడు మట్టి విగ్రహాలనే పెడుతున్నాము. మట్టి గణపతులను పెట్టి పూజలు చేసి, అక్కడే నిమర్జనం చేయటం వల్ల చాలా ఖర్చు తక్కువ అవుతోంది. వినాయక నిమర్జనంకు గతంలో ట్యాంక్‌బండ్‌కు విగ్రహాలను తీసుకువెళ్లటానికి వాహనాల వాళ్లు చాలా డిమాండ్ చేసే వారు. మేళాల ఖర్చు, ట్రాఫిక్ సమస్య, చిన్నపిల్లలు కూడా ట్యాంక్‌బండ్‌కు వస్తామంటూ ఉత్సాహం చూపిస్తూ ఉండటంతో ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని భయం ఉండేది. ఇ

# అవినీతిలేని సమసమాజ స్థాపనకు యువత నడుం బిగించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

సైఫాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: అవినీతి లేని నూతన సమసమాజ స్థాపనకు యువత నడుబిగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశాన్ని పురోగభివృద్ధి వైపు నడిపించే సామర్థం నేటి యువతకే సాధ్యమని చెప్పారు. సిపిఐ రాష్ట్ర 3వ మహా సభలను జయప్రదం చేయాలని అకాంక్షిస్తూ ఆఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎఐవైఎఫ్ కార్యాలయం వద్ద ద్వీచక్రవాహన ర్యాలీని చాడ వెంకట్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ 75 సంవత్సరాల అజాదీకా అమృత్ మహోత్సవం పేరిట నయా ఉదాదవాద మత ఛాందస పోకడలను అనుసరిస్తున్నారని ఈ విధానాలు దేశానికి ప్రమాదకరమని ఆరోపించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని, ప్రతి ఏడాది ఒక కోటి మంది నిరుద్యోగులకు ఇస్తామని హామీ ఎమైందని ప్రశ్నించారు. 72 కోట్ల నల్లధనాన్ని మన దేశానికి తీసుకువచ్చి ప్రతి పౌరుని ఖాతాలో జమ చేస్తామని చెప్పిన మోదీ వ్యాఖ్యలు ఎప్పటికి నేరవేరుతాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లాఖాద్రి, కె.దరేంద్ర, ఆర్.బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం యువత అవినీతి అంతానికి ఉద్యమిద్దాం, విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమిద్ధాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించింది.



ద్విచక్ర వాహనాల ర్యాలీలో పాల్గొన్న చాడ వెంకట్‌రెడ్డి




హైదరాబాద్ వార్త


# రూ. 500 కోట్లతో 300 ఎలక్ట్రిక్ బస్సులు

### కొనుగోలుకు టిఎస్ ఆర్టీసీ రెడీ • డ్రైవర్లకు ఇప్పటి నుండే శిక్షణ




హైదరాబాద్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : నగర రోడ్లపైకి మరిన్ని కొత్త బస్సులు రానున్నాయి. అవి కూడా సాధా సీదా బస్సులు కాదు.. 300 ఎలక్ట్రిక్ బస్సులు.. అది కూడా అక్షరాల రూ. 500 కోట్ల విలువ చేయనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సులను టిఎస్ ఆర్టిసిలో పది పదిహేను నెలల్లోనే ప్రవేశ పెట్టనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. సూరత్, అహ్మదాబాద్, నాగ్‌పూర్, పుణే, ముంబై, డెహ్రాడూన్ తదితర నగరాల్లో ఈ ఎలక్ట్రిక్ బస్సులు రయ్ రయ్ మంటూ పరుగులు పెడుతున్నాయి. 12 మీటర్ల పొడవులో లోఫ్లోర్, నాన్ ఏసి వెహికిల్‌గా వీటికి పేరుంది. డ్రైవర్‌తో కలుపుకుని 35 సీటింగ్ కెపాసిటీగా ఉండవచ్చని తెలుస్తోంది. ఈ బస్సులు కూడా ఎలక్ట్రానికల్లీ ఏయిర్ సస్పెన్షన్ కంట్రోల్డ్‌గా పని చేయనుంది. ఈ బస్సులలో సిసి టివి కెమెరాలతో పాటు పక్కా భద్రతగా ఉండనుంది. ప్రతి సీట్ కు కూడా ఎమర్జెన్సీ బటన్‌తో పాటు యూఎస్‌బి సాకెట్స్‌ను ఏర్పాటు చేయించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. కేవలం 80 శాతం చార్జింగ్‌తోనే ఈ ఎలక్ట్రిక్ బస్సులు 200 కిలోమీటర్ల వరకు ప్రయాణించనున్నాయి. నిజంగా ఇది ప్రయాణికులకు శుభవార్తనే అంటున్నాయి. ఇన్నాళ్లు డొక్కు బస్సులే గతి అనుకుంటూ వాటిపైనే ప్రయాణిస్తున్న ప్రయాణికుల అవసరాలను ఎట్టకేలకు గుర్తించడం కొస మెరుపేనని ప్రయాణికులు చెబుతున్నారు. పాత బస్సుల స్థానంలో 300 బస్సులు ఆర్టిసి సమకూర్చుకుంటోంది. సాధారణ బస్సులు కాకుండా ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సాధారణ బస్సులు కొంటే అందరికీ బావుండేదని ఏసి బస్సులు ధనికుల కోసమేనా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే నవ్యత ఉండేలా ఆర్టిసి లోకి వీటిని తెస్తున్నామని, ఇప్పటికే వివిధ రాష్ట్రాలు వీటిని కొనుగోలు చేయలేదా? అని ముంబై, పూణే పట్టణాల్లో ఆర్టిసిని తెలంగాణ ఆర్టిసి మేనేజ్‌మెంట్ గుర్తు చేస్తోంది. కాగా ప్రయాణికులకు చేరువయ్యేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నాయి. ఇందులో పలు అంశాలను గుర్తు చేస్తున్నాయి. కింది అంశాలను ఉటంకిస్తూ ఇవి సేవలు కావా అంటున్నాయి

**ఆ..సేవలు ఇవే..** పెళ్లిళ్ల ఫంక్షన్లకు ఆన్‌లైన్ ద్వారా బస్సులను బుక్ చేసుకునే వినియోగదారుల వద్ద నుండి ఎలాంటి డిపాజిట్లను కూడా వసూలు చేయడం లేదు. దీంతో ఫంక్షన్లకు వెళ్లే వారు చాలా వరకు ఆర్‌టిసి బస్సులను బుక్ చేసుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. మరో వైపు ఎలక్ట్రిక్ బస్సులను నడిపించేందుకు హాకీంపేటలో ఐటిఐ కాలేజీలోనూ అలాగే వరంగల్ ఐటిఐ కాలేజీలలో త్వరలోనే తరగతులను ప్రారంభించనుంది. ప్రయాణికులకు వీలైనంత మేరకు మన్ననలను పొందే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే క్యూ ఆర్ కోడ్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రారంభించిన టిఎస్ ఆర్‌టిసి ప్రధాన బస్ స్టేషన్లలోనూ టాయిలెట్ల వాడకాన్ని ఉచితం చేసేసింది. ఏఒక్క బస్ స్టేషన్‌లో నూ పూర్వం మాదిరిగా డబ్బులు వసూలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తోంది. ఈ ఉచిత టాయిలెట్లు కూడా ఆర్‌టిసి యొక్క అన్ని బస్ స్టేషన్లకు విస్తరించే యోచనలో ఉంది. అన్నింటికి మించి బస్ స్టేషన్లలోని దుకాణాలలో చిరుతిండ్లు, వాటర్ బాటిల్స్ లాంటివి ఎంఆర్‌పి రేట్లకే ఇచ్చేలా చేసింది. మరో 108 స్లీపర్ బస్సులను 60 రోజులలోనే ప్రవేశ పెట్టబోతోంది. కాగా వెహికిల్ ట్రాకింగ్ యాప్‌ను 600 బస్సులలో అమలు చేస్తున్న ఆర్‌టిసి తక్కువ వ్యవధిలోనే అన్ని బస్సులలో అమలు చేయబోతోంది. ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలలోనూ ఆర్‌టిసి చాలా యాక్టివ్‌గా ఉంటూ తాజా సమాచారాన్ని ప్రయాణికులకు చేరేలా చూస్తోంది. ఎక్కడ ఏ సమస్య ఉన్న ఎవరు ఫోన్ చేసినా స్పందించేలా 24 బై 7 తరహాలో వారానికి ఇరవైనాలుగు గంటలూ కాల్ సెంటర్ పని చేసేలా చూస్తోంది. ఈ ఏడాది జులై తొమ్మిదో తేదీ నుండి తిరుపతికి టిఎస్ ఆర్‌టిసి టిక్కెట్లను బుక్ చేసుకున్న ప్రయాణికులకు 1000 టిటిడి దర్శన టిక్కెట్లను అందుబాటులో ఉంచుతోంది. ఇప్పటి వరకు 20783 దర్శన టిక్కెట్లు బుక్ చేయబడ్డాయంటే ఏ స్థాయిలో వీటికి ఆదరణ లభిస్తోందో మరి. హైదరాబాద్ నగరంలో కార్గోలో 44 పీన్ కోడ్ డోర్ డెలివరీని ప్రవేశ పెట్టిన ఆర్‌టిసి సకాలంలోనే వాటిని చేరేలానూ చూస్తోంది. కేవలం 24 గంటల్లోనే వినియోగదారులకు కార్గో ద్వారా చేరవేయిస్తోంది. శ్రీరామ నవమి లాంటి పండుగలు వచ్చినా.. లేదా సమ్మక్క సారలమ్మ జాతరలు జరిగినా తలంబ్రాలు, బెల్లం బంగారు తరలింపునకు వినియోగించింది.

# గుర్తు తెలియని వ్యక్తి హత్య



హత్య స్థలాన్ని పరిశీలిస్తున్న అడిషినల్ డిసిపి నంద్యాల నరిసింహారెడ్డి, కూకట్‌పల్లి ఎసిపి చంద్రశేఖర్



మృతుడు మహ్మద్‌గౌస్

మూసాపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కైత్లాపూర్ మైదానంలో 25 సంవత్సరాల గుర్తుతెలియని యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. హత్య జరిగిన ప్రాంతాన్ని అడిషనల్ డీసీపీ నంద్యాల నర్సింహా రెడ్డితోపాటు కూకట్‌పల్లి ఏసీపీ చంద్రశేఖర్ పరిశీలించారు. యువకుడి హత్య కేసు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీ సులు తెలిపారు. సంఘటన స్థలంలో మద్యం సీసాలతోపాటు కత్తిని గుర్తించారు. కేసుకు సంబంధించి ఆధారాలను క్లూస్ టీం సేకరించారు.

# ఔటా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తీర్చుతాం

### ఔటా వైస్ ప్రసిడెంట్లు ప్రొ. మల్లేశం, ప్రొ. సరస్వతమ్మ

తార్నాక, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీల ఔటా ఎన్నికల్లో అధ్యాపకులు మంచి తీర్పు నిచ్చారని ఎన్నికల ముందు ఇచ్చిన హామిలనన్నింటిని తీర్చేందుకు కృషి చేస్తామని ఔటా వైస్ ప్రసిడెంట్లు గా గెలుపొందిన ప్రొ.జి.మల్లేశం, ప్రొ. సరస్వతమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఒయులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొ.సూర్యదనంజయ్ ప్యానెల్ మొదటిసారి పోటీ చేసినప్పటికి అధ్యాపకులు తమకు మంచి గెలుపునిచ్చారని వారందరికి కృతజ్ఞతలు అన్నారు. మా ప్యానెల్ నుంచి స్వల్ప ఓట్లతో ముగ్గురు ఓడినప్పటికి తాము నైతికంగా గెలిచామన్నారు. ఇద్దరి ఉపాధ్యక్షులను, కోషాదికారిని డా. చల్లమల్ల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా డా. ఎం.రాధా కృష్ణతో కలిసి నలుగురిని గెలిపించిన అధ్యాపకులకు ధన్యవాదాలు అన్నారు.

# దోమల నివారణకు ప్రజల భాగస్వామ్యం కావాలి

### వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



డెంగ్యూ నివారణ అవగాహన షార్ట్ ఫిల్మ్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి హరీష్ రావు

చాంద్రాయణగుట్ట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : దోమల నివారణకు ప్రజలు భాగస్వా మ్యం కావాలని రాష్ట్ర వైద్య, ఆరో గ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. డెంగ్యూ వ్యాధి బారీన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉదయం 10గంటలకు 10 నిమిషాలు, 10వారాలు అనే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కరపత్రాలు, డోర్ స్టిక్కర్స్, బ్యానర్స్, షార్ట్ ఫిల్మ్‌లను ఆదివారం ఆయన నివాసంలో జిహెచ్ఎంసి మలేరియా విభాగం ఎస్ఈ నామాల శ్రీనివాస్, అధికారులు, స్థానిక కార్పొరేటర్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లా డుతూ డెంగ్యూ వ్యాధి బారీనపడకుండా ప్రజలకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. వర్షాకా లంలో నిలిచే నీటితో సంభవించే సీజనల్, అంటు వ్యాధులపై అవగాహన కార్యక్ర మాలను విస్తృతం చేయాలని అన్నారు. ప్రజలకు డెంగ్యూ వ్యాధి, ఇతర వ్యాధుల నివారణపై ఇంటింటికి వెళ్ళి వివరించి సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మలేరియా విభాగం అధికారులు పాల్గొన్నారు.




## విముక్త జాతులు ఐక్యంగా పోరాడాలి : కటకం నర్సింగరావు
### - సంచార జాతుల సంఘం రాష్ట్రష దినోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న కటకం నర్సింగ్‌రావు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** క్రమశిక్షణ, ఐక్యతతో ముందుకు నడిచి సమస్యలను సాధించు కోవాలని బిజెపి, ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కటుకం నర్సింహారావు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సంచారజాతుల సంఘం ఆధ్వర్యంలో విముక్త జాతుల దినోత్సవం రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షతన నాగోల్ డివిజన్ జైపూర్ కమిటీహాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కటుకం నర్సింహారావు హాజరై మాట్లాడుతూ సంచారజాతుల వారు హైందవ ధర్మం దేశ వ్యాప్తంగా ప్రచారం చేసిన ధర్మ ప్రచారకులుగా చరిత్ర ఉందని పేర్కొన్నారు. నేడు సమాజంలో వీరిని చులకనగా చూస్తున్నారని, బ్రిటిష్ ప్రభుత్వం వీరిని క్రిమినల్స్‌గా ప్రకటించి అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఒంటెద్దు నరేం దర్ మాట్లాడుతూ ఈ జాతులకు 70ఏండ్ల నుండి ఇంకా సమస్యలతోనే సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ తిపిరిశెట్టి, రాష్ట్ర అధికార ప్రతినిధి వెన్నల నాగరాజు, రాష్ట్ర కోర్డినేటర్ పల్లపు సమ్మయ్య, రాష్ట్ర వంశీరాజ్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామలయాదగిరి, వడ్డెరకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేష్, పెద్దమ్మల కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రాములు, బుడబుక్కల కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మన్‌రావు, బండారి యువ రాజు, పన్నీరు నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండశ్రీనివాస్‌కు అభినందనల వెల్లువ

**నాంపల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు బలహీనవర్గాలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అందరి బంధువై మన్ననలను పొందుతూ అహర్నిశలు వారి సేవకే అంకితమవుతున్న బండ శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవీ కాలం పొడిగిస్తూ 2వసారి కూడా అవకాశమిచ్చి ఆయన విశేషసేవలను గుర్తించి ప్రోత్సహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు, బండ శ్రీనివాస్‌కు అభినందనలు వెల్లువయ్యాయి. ఈ సందర్భంగా ప్రముఖ సాంస్కృతిక, కళాసేవా సంస్థ శృతిలయ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి, ప్రముఖ గాయని ఆమని, ప్రజాసమైక్య కళావేదిక అధ్యక్షుడు ఎస్.రాజలింగంతో బండా శ్రీనివాస్‌ను ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి భారతదేశ 75 వసంతాల వజ్రోత్సవాల్లో భాగం ఆయన్ను 'ప్రైడ్ ఆఫ్ తెలంగాణ' అని కొనియాడుతూ జ్ఞాపికను అందజేసి ఎంతగానో అభినందించారు. బండ శ్రీనివాస్ తన స్పందనలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన తనమీద ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటూ ప్రజాసేవయే ధ్యేయంగా ముందుకు వెళతానని స్పష్టం చేశారు.


శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరిస్తున్న ఆమని, రాజలింగం

## శ్రీభక్తరామదాసు నవరత్న కీర్తనలతో అభినేత్రి గురువులకు ప్రణామ్

**రవీంద్రభారతి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువులకు ప్రణామ్ పేరున గురువందనం అద్భుతంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వ శ్రీ భక్తిరామదాస సంగీత నృత్యకళాశాల నాట్య గురువు మంజుల శ్రీనివాస్ పూర్వ శిష్య బృందం గురువందనం కావించారు. ఇందులో ప్రముఖ నాట్యగురువులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, సుందరి రవిచంద్ర, సాయిశ్రీ, మాధవిశర్మ, లలిత వినోద్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శ్రీ భక్తరామదాసు రచించిన శ్రీరాముడి నవరత్న కీర్తనల ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, ప్రముఖ నాట్యగురువు డా. కళాకృష్ణ, ప్రభుత్వ శ్రీ భక్తిరామదాస సంగీత నృత్యకళాశాల పూర్వ భరతనాట్య ఆచార్యులు మంజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని గురు వులను ఘనంగా సత్కరించి, శ్రీభక్తరామదాసు నవరత్న కీర్తనలతో గురువులకు ప్రణామ్ కావించిన కళాకారులను ఎంతగానో అభినందించారు.


ప్రణామ్ గురువందనంలోని దృశ్యం

## జ్ఞానదీప్తిని వెలిగించేవారే గురువు
### - ప్రొఫెసర్ ఇ.సుధారాణి


కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ ఇ.సుధారాణి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** సమాజాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డీన్, అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఇ.సుధారాణి అన్నారు. సమాజంలో గురువుకు ఉన్న స్థానం ఎంతో గొప్పదని, మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అని అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ తెలంగాణ శాఖా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గురువులు దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది అని అన్నారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు రాజేశ్, డాక్టర్ సురేందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ పి.వెంకటరమణ, రత్నకుమారి, డాక్టర్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు.

# చెత్తను తగలబెడుతున్నారు..!
## - కుప్ప చేసి..నిప్పుపెడుతున్న కార్మికులు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** పంజాబ్‌లోని పొలాల్లో రైతులు గడ్డిని తగలబెడితే ఢిల్లీ నగరంపై కాలుష్యం కమ్ముకుని పగలే రాత్రిలా మారింది. గాలి కూడా పీల్చలేక అక్కడి జనం ఉక్కిరిబిక్కిరయ్యారని విన్నాం.. సరిగ్గా ఇదే పరిస్థితి నగరంలో తలెత్తనుందా అంటే క్షేత్రస్థాయిలో పరిస్థితి అలానే కనిపిస్తుంది. కాకపోతే ఇక్కడ గడ్డికి బదులు చెత్త కాల్చేస్తున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించాల్సిన చెత్తను రోడ్లపై ఎక్కడికక్కడే తగలబెడుతున్నారు. దీంతో అనేక ప్రాంతాలు పొగతో నిండిపోతున్నాయి. బల్దియా అధికారులు మాత్రం దీన్ని నిరోధించే ప్రయత్నాలు చేయడం లేదు. నగర శివారు ప్రాంతాల్లోని బోడుప్పల్, ఫిర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఈ పరిస్థితి కనిపిస్తోంది. మహానగరంలో ప్రతి రోజూ 6500 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను సేకరించి వాటిని ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తీసుకువెళ్ళడానికి దాదాపు 2700 ఆటోలు ఉన్నాయి. ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుంచి జవహర్‌నగర్‌కు పెద్ద లారీల్లో తరలించాల్సి ఉంది. కొన్ని నెలలుగా చెత్తను నిల్వ చేసే డంపర్ బిన్లను అధికారులు తొలగించారు. దీంతో ఇళ్ళ నుంచి సేకరించిన చెత్తతోపాటు రోడ్లను ఊర్చగా వచ్చే వ్యర్థాలను ఎక్కడ వేయాలో ఎవరికి తెలియడంలేదు. నిబంధనల ప్రకారం ప్రస్తుతం రెండు వేలకు పైగా ఉన్న స్వచ్ఛ ఆటోలు నిత్యం ఇంటింటికి వెళ్ళి చెత్తను సేకరించి అక్కడి నుంచి తరలించాలి. కానీ ప్రస్తుతం వెయ్యి ఆటోలు మాత్రమే చెత్త తరలింపులో పాల్గొంటున్నాయి. జిహెచ్‌ఎంసి రుణ సహాయంతో కొలుగోలు చేసిన ఆటోలను దాని యజమానులు సొంత అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. చక్కగా వ్యాపార కార్యకలాపాలకు వాడేస్తున్నారు. దీంతో ఒక్కో వీధిలోని అపార్టుమెంట్ల నుంచి చెత్తను మూడు నాలుగు రోజులు కూడా సేకరించలేని పరిస్థితి. దీంతో సంబంధిత అపార్టుమెంట్ల వారు తమ ఆవరణలో పెట్టిన డబ్బా నిండిపోవడంతో చెత్తను తీసుకువచ్చి రోడ్డు మీద పడేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు రోడ్లను ఊడ్చగా వచ్చిన చెత్తను కూడా అక్కడనే పోగు చేసి ఉదయం ఎనిమిది గంటల సమయంలో దీనికి నిప్పు పెడుతున్నారు. ఇప్పటికే నగరంలో 60లక్షలకు పైగా వాహనాలు ఉండగా..వీటిలో టూవీలర్లు, కార్లు అధికం. వీటితోపాటు నగరం చుట్టు పక్కల ఉన్న పరిశ్రమలు భారీగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. బోడుప్పల్, కేశవనగర్‌లో ఊడ్చిన చెత్తను తగులపెడుతున్నా అడ్డుకునేవారు లేకుండా పోయారు. ఇలాగే ఉప్పర్‌పల్లిలో భారీగా పోగైన చెత్తను తగలబెడుతుంటే పారిశుద్ధ్య కార్మికులపై స్థానికులు దాడి చేసినంత పని చేశారు. ప్రధానంగా అత్తాపూర్ నుంచి బాపూఘాట్ వరకు మూసీ పక్కనే లారీల్లో చెత్తను తెచ్చి పోస్తున్నారు. ఆ కుప్పలకు ఉదయమే కార్మికులు నిప్పు పెడుతున్నారు. దీంతో రోజంతా చెత్త తగలబడుతూ ఆ ప్రాంతమంతా పొగ కమ్ముకుంటోంది. కాగా ప్రస్తుత పరిస్థితిపై తక్షణం చర్యలు తీసుకుంటామని బల్దియా ఉన్నతాధికారి ఒక్కరు తెలిపారు. చెత్తను తగలబెట్టడం వల్ల అనేక దుష్ఫలితాలు చోటు చేసుకుంటాయని అన్నారు. చెత్తను తగల బెట్టమని తాము ఎవరికి చెప్పలేదన్నారు. ఎప్పటికప్పుడు ఆటోలో ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లకు తరలించే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## బీసీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే మిలిటెంట్ పోరాటాలు చేస్తాం
### - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**చిక్కడపల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే మిలిటెంట్ పోరాటాలకు సిద్ధమవుతామని రాజ్య సభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, సంఘం నేతలు నీలా వెంకటేష్, వేముల రాధాకృష్ణ, కోల జనార్దన్, మల్లేష్‌యాదవ్, సుధాకర్, భాస్కర్ ప్రజాపతి, టి.రాజ్‌కుమార్, దీపికా బిల్లా, రాందేవ్ బాబా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ మెస్‌ఛార్జీలు పెంచాలని గత కొన్ని సంవత్సరాల నుంచి వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్నా కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ శాఖలో బీసీ ఐఏఎస్ అధికారులు లేకపోవడం వల్ల ఆ వర్గాలకు న్యాయం జరగడం లేదని అన్నారు. బీసీలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యమాలు ఉధృతంగా చేస్తే తప్ప ప్రభుత్వం దిగివస్తుందని అన్నారు. రాష్ట్రంలో 290కిపైగా బీసీ హాస్టల్స్ ఉంటే అందులో సొంత భవనాలు లేకపోవడం సిగ్గుచేటని, అదే మైనారిటీ గురుకుల పాఠశాలలు మాత్రం యుద్ధప్రాతిపదికన నిర్మించారని అన్నారు. కొత్తగా కలెక్టర్ కార్యాలయాలు, పోలీసు కార్యాలయాలు, ఇతర శాశ్వత భవనాలు నిర్మానాన్ని త్వరితగతపూర్తి చేస్తారని, కానీ బీసీ హాస్టళ్ళు నిర్మించడంలో శ్రద్ధ చూపించడంలేదని, సంవత్సరాల తరబడి సమస్యలు తీరడం లేదన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని, ఆ స్థలాలలో గురుకుల పాఠశాల కోసం సొంత భవనాలను నిర్మించారని చెబితే పట్టించుకోవడం లేదని అన్నారు. కబ్జాకు గురవుతున్న స్థలాలను కాపాడాల్సి అధికారులు కబ్జాకు పాల్పడ్డవారికి అండగా నిలుస్తున్నారని మండిపడ్డారు.


ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

## బర్కత్‌పుర హౌసింగ్‌బోర్డు కాలనీలో పూజలు నిర్వహించిన మంత్రి తలసాని


హౌసింగ్‌బోర్డు పార్కులో పూజలు నిర్వహించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, దిడ్డి రాంబాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** బర్కత్‌పుర హౌసింగ్‌బోర్డు కాలనీ పార్కులో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, జిమెచ్‌ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసానికి నిర్వహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌రావు, శేషునారాయణ, రాజశేఖర్‌రెడ్డి, కిషోర్, డాక్టర్ ధనరాజురెడ్డి, రాథోడ్, సందీప్‌రెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## కిడ్నాప్ వ్యవహారంలో కార్పొరేటర్ అరెస్ట్
### - ఎల్బీనగర్ బిజెపిలో అయోమయం
### - తల పట్టుకుంటున్న బిజెపి నాయకులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీలో అయోమయం నెలకొంది. గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి పిఅండ్‌టి కాలనీకి చెందిన లంక సుబ్రహ్మణ్యం కిడ్నాప్ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఉండటం స్థానికంగా కలకలం రేపింది. కిడ్నాప్‌కు స్వయంగా కార్పొరేటర్ పథకం రూపొందించడం, కిడ్నాప్ వ్యవహారానికి ఖర్చులు, ఇతర వసతులు కల్పించేందుకు తన స్నేహితులతో ఒప్పందం కుదుర్చుకొని సుబ్రహ్మణ్యంలో కిడ్నాప్ చేసిన వ్యవహారాన్ని ఎల్బీనగర్, సరూర్‌నగర్ ఎస్‌ఓటి పోలీసులు చేదించారు. కిడ్నాప్ చేసిన వారిని విచారణ చేయగా కార్పొరేటర్ సూత్రధారి అని పోలీసులు తేల్చారు. దీంతో కార్పొరేటర్ ప్రేమమహేశ్వర్‌రెడ్డిని శనివారం రాత్రి న్యాయవాది ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. బాధ్యత గల పదవిలో ఉండి కిడ్నాప్ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఉన్న కార్పొరేటర్‌పై పార్టీ క్రమశిక్షణ చర్య తీసుకుంటుదా అని పలు పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు. కాగా బిజెపి కార్పొరేటర్ కిడ్నాప్ వ్యవహారంలో ఉండటం నియోజకవర్గంలో బిజెపి నాయకుల పరిస్థితి అయోమయంగా తయారయింది. ఎల్బీనగర్ నియోజకవర్గంలో గ్రేటర్ ఎన్నికలలో మొత్తం 11 డివిజన్లో బిజెపి కార్పొరేటర్లు ఘనవిజయం సాధించారు. గెలుపొందిన కొద్ది రోజులకే ప్రమాణ స్వీకారం చేయకుండా కరోనా కారణంగా లింగోజిగూడ కార్పొరేటర్ ఆకుల రమేష్‌గౌడ్ మృతి చెందాడు. హస్తినాపురం కార్పొరేటర్ సుజాతనాయక్ రెండు నెలల క్రితం టిఆర్‌ఎస్ పార్టీలో చేరింది. కాగా గడ్డిఅన్నారం కార్పొరేటర్ ప్రేమమహేశ్వర్‌రెడ్డి కిడ్నాప్ వ్యవహారంలో జైలుకు వెళ్లడంతో మిగతా కార్పొరేటర్లు కూడా అయోమయానికి గురవుతున్నారు. 11 డివిజన్లో విజయం సాధించి బలాన్ని నిరూపించుకున్న బిజెపికి ఎదురు దెబ్బలు తగులుతుండడంతో నాయకులు తల పట్టుకుంటున్నారు. పార్టీలో నాయకత్వ లోపం కారణంగానే ఇలాంటివి జరుగుతున్నాయని పలువురు బిజెపి సీనియర్ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్న వారిని పక్కనపెట్టి వలస వస్తున్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని కూడా పలువురు సీనియర్ బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


కార్పొరేటర్ ప్రేమమహేశ్వర్‌రెడ్డి


నృత్యకళాకారులను సత్కరించిన దృశ్యం

## శాస్త్ర సంగీత నాట్య సమ్మేళనం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** శాస్త్ర సంగీత నాట్య సమ్మేళన పేరుతో వెంపటి లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి శాస్త్రి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు జొన్నలగడ్డ శ్రీరామ్ నిర్వహించిన శాస్త్రీయ గాన గోష్ఠి, విఖ్యాత కూచిపూడి నృత్యగురువు వెంపటి చిన్న సత్యం కుమార్తె చావలి బాలత్రిపురసుందరి శిష్య బృందం నృత్య ప్రదర్శన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ త్యాగరాజ పంచతర్న కీర్త నలు సుస్వరబద్ధంగా ఆలపించారు. నర్తకీమణులు రామదాసు కీర్తనలకు అభినయం చేస్తూ అందరి నుంచి ప్రశంలు అందుకున్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఎన్ఎఫ్‌సి కార్యనిర్వహణాధి కారి దినేష్ శ్రీవాత్సవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ కూచిపూడి నాట్యగురువు భమిడిపాటి సబితసభకు వెంపటి లక్ష్మీనారాయణ శర్మ స్వాగతం పలికారు.

### 17న తెలంగాణ విమోచన దినోత్సవం

**చార్మినార్ :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం 17న అధికారంగా నిర్వహించనున్నదని గోల్కొండ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు చేతన్ కుమార్ సూరి తెలిపారు. ఎంఐఎం 16వ తేదీన పాతబస్తీలో తిరంగా యాత్ర ర్యాలీని నిర్వహిస్తున్నందుకు స్వాగతం పలుకుతున్నామని, 16కు బదులుగా 17వ తేదీన తిరంగా ర్యాలీ నిర్వహిస్తే బాగుంటుందని ఆయన తెలియజేశారు.

## వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ నీతు ప్రసాద్‌కు వినతి

**గోషామహల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ కమీషనర్ నీతు ప్రసాద్‌ను కలిసి వాణిజ్య పన్నుల శాఖలోని గుర్తింపు పొందిన సంఘాలతో కూడి జాయింట్‌యాక్షన్ కమిటి వినతి పత్రం సమర్పించారు. వాణిజ్య పన్నుల శాఖలోని ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను దృష్టికి తీసుకువెళ్లినట్లు టి.సి.టి.జి.ఓ.ఎ అధ్యక్షులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి దేవేందర్, టి.సి.టి.ఎన్.జి.ఓ.సి.ఎ అధ్యక్షులు రావుల ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రహమత్‌లు తెలిపారు. వాణిజ్య పన్నులశాఖలో రెండు సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో విధులను నిర్వహిస్తున్న వారిని, మరోక కార్యాలయాలకు బదిలీ చేసే పద్ధతి ఉండేదని, కాని 2018 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు బదిలీలు కాకపోవడంతోపాటు ఆసంవత్సరంలో జరిగిన బదిలీలలో నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేసినట్లు జాయింట్ యాక్షన్ కమిటి ప్రతినిధులు తెలిపారు. ఇన్‌చార్జ్ పదోన్నతులు ఇచ్చి, ఇప్పటి వరకు వారికి న్యాయం చేయకపోవడం, రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంఆ జి.ఓనెంబర్ 317 ప్రకారం దూర ప్రాంతాలకు కేటాయించినట్లు గుర్తు చేశారు. దీంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అన్ని క్యాడర్ల ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. మూడు సంవత్సరాల క్రితం పదోన్నతులు ఇచ్చారు. కాని పోస్టింగ్‌లు ఇవ్వలేదన్నారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులను అనుగుణంగా వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగులకు సంబంధించిన సర్వీసు రూల్స్ లేకపోవడం వల్ల పదోన్నతులు ఆలస్యమవుతున్నట్లు చెప్పారు. త్వరలో సర్వీసు రూల్స్ రూపొందించాలని, ఆక్రమంలోనే తమ సంఘం అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. వాణిజ్య పన్నులశాఖలో విధులను నిర్వహిస్తున్న ఎ.సి.టిఒ కేడర్ ఉద్యోగులకు గెజిటెడ్ హోదా ఇవ్వడానికి పలుమార్లు వినతిపత్రం సమర్పించామని, అందుకు పిఆర్‌సి కమిటి కూడా సమ్మతించినట్లు తెలిపారు. కమీషనర్ కలిసి వినతి పత్రం సమర్పించిన జాయింట్ కమిటి ప్రతినిధులు ఏడుకొండలు, కోశాధికారి గిరిధర్, టి.హరిప్రసాద్, దేవులపల్లి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు ఎం.మధు తదితరులు ఉన్నారు.


నీతు ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పిస్తున్న ఉద్యోగులు

# కొనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు


నానావిధ ఫల పంచామృత అభిషేకం దృశ్యం


హాజరీభవన్ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో పూజలో పాల్గొన్న నాయకులు దృశ్యం


బాలంరాయిలో అన్నదానం చేస్తున్న శ్రీగణేష్


అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే సాయన్న

**చిక్కడపల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** ఆర్టీసిక్రాస్ రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో జరుగుతున్న నవరాత్రోత్సవాల్లో భాగంగా 'నానావి ధ ఫల పంచామృత అభిషేకం' ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు ఎవిఎస్.రమణమూర్తి, జి.హరిత, ఓ.మోహన్‌రావు, సి.వెంకటగోవిందరావు, సిహెచ్.రాజా శ్రీనివాస్, కె.హనుమంతరావు, డాక్టర్ ఎన్.వెంకటరమణరావు, కె.రాజు, జె.సురేఖ, పి.అరుణశ్రీ, కె.స్వరూప, బి.శివకుమారి, ఆలయం పూర్వ చైర్మన్ బిఎన్.శ్రీనివాస్‌రావు యాదవ్, ఎ.దశరత్, భక్త బృందం సభ్యుడు జి.గజానంద్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పల్లకీసేవ కన్నులపండువగా సాగింది.


మండపాన్ని సందర్శించిన ఎంఎన్.శ్రీనివాసరావ

**గాంధీనగర్‌లో :** వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం గాంధీనగర్‌లోని మహాత్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టిఆర్‌ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, దీపక్, బాబురావు, చిన్న, మహమూద్, ముప్పిడి నరసింహారావు, పరకాల రజనీకాంత్‌గౌడ్, గోరెబాయ్, చిన్న పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాలలో ఏర్పటు చేసిన వినాయక మండపాల వద్ద కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్‌లో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ తో కలిసి బొంబాయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘననాధునివద్ద ఆదివారం ఏర్పాటుచేసిన పూజలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు బొంబాయ్ శ్రీనివాస్, రవి, సురేశ్, శ్యామ్‌బాబు, జె.రాజేశ్, వార్డు సభ్యులు సత్తిరెడ్డిలు శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్‌లను ఘనంగా సత్కరించారు.

**అఫ్జల్‌గంజ్ :** వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని కోఠిలో నెలకొల్పిన మండపంలో గోషామహల్ నియోజకవర్గం టిఆర్‌ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ విచ్చేసి గణపయ్యకు ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భంగా ఎం.ఆనం ద్‌కుమార్‌గౌడ్, ప్రియాగుప్త, మాజీ కార్పొరేటర్ రామచంద్రరాజులను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

**గోషామహల్‌లో :** సంప్రదాయ బద్ధంగా జరుపుకునే వినాయక ఉత్సవాలకు ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని గోషామహల్ నియోజకవర్గం టిఆర్‌ఎస్, ఉద్యమనేత ఆర్వీమహేందర్, మాజీ గ్రంథాలయం చైర్మన్ గడ్డంశ్రీనివాస్ యాదవ్‌లు కోరారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలల్లో వారు గణపతి ప్రతిమలకు పూజలుచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నాయకులు మీసాలక్రాంతి, పి.నరేందర్‌యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**బేగంబజార్ :** ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని గోషామహల్ నియోజకవర్గం టిఆర్‌ఎస్ నాయకులు నందకిషోర్ వ్యాస్(బిలాల్), మాజీ కార్పొరేట ర్ పి.మమతసంతోష్‌గుప్తలు కోరారు. వినాయక ఉత్సవాల భాగంగా గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నెలకొల్పిన మండపాల్లో వినాయకులకు వారు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు శాలువ కప్పి సన్మానించారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ సెట్విన్‌డైరెక్టర్ ఎస్.ధన్‌రాజ్, యోగేష్‌యాదవ్, పప్పు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలో గణేష్ మండపాల్లో శ్రీగణేష్ పౌండేషన్ చైర్మన్, టిఆర్‌ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని భగవంతున్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

**కంటోన్మెంట్ 5వ వార్డు :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 5వ వార్డు వాసవీ నగర్ శాంతి దీప్ కాలనీలో ప్రతిష్ఠించిన గణేష్ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెలనాగేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నాయకులు రావుల సతీష్, రాము గౌడ్, శ్రీకాంత్, రాహుల్, కాళీ, నరేశ్, మారుతీ పాల్గొన్నారు.

**అడ్డగుట్ట :** అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మారేడ్‌పల్లి డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ ప్రతినిధులు సదానంద్ గౌడ్, ఎస్.శ్యాంసుందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సాయన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, టిఆర్‌ఎస్ నాయకులు నివేదిత, నాగినేని సరిత, ముప్పిడి మధుకర్, బత్తుల నారాయణ, రాము, సిద్దు, మురళీ యాదవ్, ఉమా శంకర్, పరశరామ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**నార్సింగి :** భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు తొలగిపోతాయని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం హైదర్షాకోట్‌లోని ఎస్సీ బస్తీ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి పూజ, అన్నదానం కార్యక్రమాలలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పండగల వెనుకాల ఆరోగ్య రహస్యం దాగి ఉంటుందన్నారు. ప్రజలందరూ నిత్యం దేవాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతతను పొందుతారని తెలిపారు. యాంత్రిక జీవనానికి అలవాటు పడ్డ నగర ప్రజలు ఆలయ దర్శనం చేయడంను దినచర్యలో భాగం చేసుకుంటే నూతనోత్తేజంతో విధులు చేస్తారన్నారు. కాలంతో సమానంగా పరుగులు తీస్తున్న నేటి సమాజంలో యువత ఆధ్మాతిక, భక్తి అంశాలలో భాగస్వాములవుతుండడం శుభ పరిణామమ న్నారు. వినాయక మండపాల వద్ద భజనలు, కోలాటం ఆటలు ప్రజలను భక్తి సాగరంలో ముంచెత్తుతున్నాయి. ఈ వేడుకల కారణంగా యువతరానికి మన సంస్కృతి, సాంప్రదాయాలు అలవాటు అవుతున్నాయన్నారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మొత్తం గణపతి నామ స్మరణంతో మారుమ్రోగుతుందని మేయర్ మహేందర్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత విష్ణు అన్నదానం చేయించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ కార్పోరేషన్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి, కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి, నాయకులు ధన్నాడ లక్ష్మణ్, సంతోష్, పెంటయ్య, టింకు, వెంకటేష్, బాలకృష్ణ, శంకర్, నర్సిహ్మా పాల్గొన్నారు.


ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు


ఆర్వీమహేందర్‌కుమార్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌లకు సన్మానిస్తున్న దృశ్యం


పూజలో పాల్గొన్న మేయర్ మహేందర్‌గౌడ్

సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో

## మూడు వేల మందికి అన్నదానం



సికింద్రాబాద్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ జామైఉస్మానియా అధ్యక్షుడు సుంకు రాంచందర్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యాక్రమం జరిపారు. స్థానికంగా ఉండే బస్తీ ప్రజలే కాకుండా వినాయకుడిని దర్శించుకోడానికి వచ్చిన భక్తులకు అన్నదానం జరిపారు. దాదాపు మూడు వేల మంది వరకు అన్నదానం స్వీకరించారు. ఈ కార్యాక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ, శ్రీకాంత్, అసోసియేషన్ సభ్యులు పవన్, రవీందర్, కుమార్, భాస్కర్ సత్యం, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కార్పొరేటర్ సామలహేమ



దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గృహిణికి వివరిస్తున్న కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : ప్రజలు విస్తరిస్తున్న వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నివారణ కోసం పురపాలక శాఖ చేపట్టిన ప్రత్యేక కార్యాక్రమంలో భాగంగా డివిజన్‌లోని బీదలబస్తీలో క్లీనింగ్ డ్రైవ్ చేపట్టారు. దోమల వ్యాప్తిని అరికట్టడానికి మురికినీరు నిలువుండే వాటిని గుర్తించి తొలగించారు. దోమలు పెరగడానికి అనుకూలంగా ఉండే వస్తువులను, నిలువున్న నీటిని తరలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఈ కార్యాక్రమాన్ని చేపట్టినట్లు కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. ఈ కార్యాక్రమంలో జీహెచ్ఎంసీ ఎంటబాలజీ విభాగం అధికారులు సీఈ రమేష్‌బాబు, ఎస్ఈ దుర్గాప్రసాద్, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాస్, టీఆర్ఎస్ నేతలు లోకేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా పుస్తె శ్రీ కాంత్

**చార్మినార్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా పాతబస్తీ పురానాపూల్‌కు చెందిన పుస్తె శ్రీ కాంత్ నియమితులయ్యారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జిగా కొనసాగుతున్న పుస్తె శ్రీ కాంత్‌ను రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఏకగ్రీవంగా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభ్యున్నతి కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. కాగా పాతబస్తీకి చెందిన పలువురు పుస్తె శ్రీ కాంత్‌ను కలిసి అభినందించారు.

## శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్బంగా గట్టి బందో బస్తు



కార్యక్రమంలో పాల్గొన్న డిసిపి సాయి చైతన్య

**యాకుత్‌పుర, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్బంగా పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని సౌత్ జోన్ డిసిపి పి.సాయి చైతన్య అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అలియాబాద్‌లో ఏర్పాటు చేసిన శ్రీ గణనాధునికి డిసిపి సాయి చైతన్య పూజలు నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి చందు,ప్రదీప్ కుమార్,మధుతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే వివేకానంద



కాలనీ సభ్యులు, నాయకులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

జీడిమెట్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి వీనస్‌రాక్ హైట్స్ కాలనీలో రూ.53లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యాన్ని ఆదివారం ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ ఎంట్రన్స్ గేటు, 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఎన్ని నిధులైనా ప్రభుత్వం మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని కాలనీలు,బస్తీలలో మౌలిక వసతులు కల్పించి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు శాంతినికేతన్ కాలనీలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా మంచినీటి నల్లాను ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు మౌళిక వసతులు కల్పించడమే తన కర్తవ్యమని. తెలంగాణ ప్రజల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గం పరిధి ప్రతి డివిజన్‌లోని కాలనీలు, బస్తీలను అభివృద్ధిపరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్‌గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సందేశాత్మకం చింతామణి సామాజిక పద్యనాటక ప్రదర్శన

నాంపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ నిర్వహణలో రమ్య గ్రౌండ్స్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం అభ్యుదయ ఆర్ట్స్, హైదరాబాద్ వారిచే చింతా మణి పద్య నాటకం అద్భుతంగా ప్రదర్శింపబడింది. సమాజంలోని సామాజిక సమస్యలకు అద్దంపడుతూ సమాజ మార్పు ప్రజలతోనే సాధ్యమని స్పష్టం చేస్తూ ఆ ఆవశ్యకత ఇతివృత్తంగా కాళ్ళకూరి నారాయణరావు రచనలో నటులు చింతామణిగా అశ్వని (నరసరావుపేట), చిత్రగా శాంతి, శ్రీహరిగా డి.నాగేశ్వరరావు, సుబ్బిశెట్టిగా ఎం.అర్జున్‌రావు, భవానిగా కొట్టి వెంకటచార్యులు తదితరులు ఆయా పాత్రలకు ప్రాణం పోస్తూ వారి వారి పాత్రల్లో అద్భుతంగా నటించిన సందేశాత్మక సాంఘిక పద్యనాటకం చింతామణి సుమారు రెండుగంటలపాటు సాగి విచ్చేసిన అశేష ప్రేక్షకులు, రంగస్థల ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకొని ఆహ్లాదపరిచింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ అతిథులు ప్రజల్లో మార్పుకు, సామాజిక సందేశాలను అందించేందుకు సులువైన మార్గం నాటకాలేనని, నాటక ప్రదర్శనలు సమాజంలోని సమస్యలు, రుగ్మతలను తొలగించడానికి ఎంతగానో తోడ్పడుతాయని, అందుకే రంగస్థల రంగాన్ని ప్రోత్సహిస్తూ కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత మనందరిపైనా ఉందని స్పష్టం చేస్తూ చింతామణి సామాజిక పద్యనాటకంలో నటించిన కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు.

# గణనాధుని మండపాల్లో పూజలు.. అన్నదానాలు







భక్తులకు అన్నం వడ్డన చేస్తున్న కె.ఎం ప్రతాప్, స్థానికులతో వినాయకుడిని దర్శించుకుంటున్న డిప్యూటి మేయర్, కార్పొరేటర్లు, వినాయకుడిని దర్శించుకుంటున్న మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కె.ఎం ప్రతాప్.**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల, రంగారెడ్డి నగర్ డివిజన్‌లలోని అయోధ్యనగర్, నందానగర్‌లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆదివారం తెరాస రాష్ట్ర నాయకుడు కె.ఎం ప్రతాప్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎం ప్రతాప్ మాట్లాడుతూ ప్రజలంతా భక్తి,శ్రద్ధలతో వినాయకుడిని ఆరాధించి ఉత్సవాన్ని ఆనందంగా జరుపుకోవాలన్నారు. అనంతరం గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కాలనీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**నిజాంపేట్‌లోని గణేష్ మండపాలను దర్శించిన డిప్యూటి మేయర్**

**నిజాంపేట్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గణేష్ మండపాలను ఆదివారం డిప్యూటి మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ సందర్శించారు. 13వ డివిజన్ బాలాజీ వెస్ట్‌కౌంటీ, 28వ డివిజన్ పార్వతి విల్లాస్,11వ డివిజన్ కేటీఆర్ కాలనీ,21వ డివిజన్ శ్రీనివాస రెసిడెన్సీ,8వడివిజన్ వజ్రపుష్పక్ అపార్ట్‌మెంట్స్,30వడివిజన్ జర్నలిస్ట్ కాలనీ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిప్యూటి మేయర్, కార్పొరేటర్లను ఆయా మండపాల ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.సి తెరాస పార్టీ యువజన ఉపాధ్యక్షుడు అజయ్‌వర్మ, కాలనీవాసులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**వినాయక మండప సన్నిధిలో డి.సి.సి ఉపాధ్యక్షుడు.**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాయత్రినగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షుడు దమ్మని శ్రవణ్‌కుమార్ దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలందరు మట్టి గణపతులను ఏర్పాటు చేసి ఆరాధించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్మా శ్రీనివాస్‌రావు, కృష్ణగౌడ్, తిరుపతయ్య, నవీన్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

నిజాంపేట్, సెప్టెంబర్4 ప్రభాతవార్త: ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి (యూఎస్‌పిసి) ఆధ్వర్యంలో ఆదివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూఎస్‌పిసి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు నిలిచిపోయినందున విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందన్నారు. ఈ కారణంగా విద్యార్థుల బోధనకు తీవ్ర ఆటంకంగా కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా దీర్ఘకాలంగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టి త్వరగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించి అదనపు తరగతులు, అదనపు ఉపాధ్యాయులు,అటెండర్లు, ఇతర సిబ్బంది తదితర పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయడంతో పాటు జీ.ఓ నెం 317లో ఉన్న పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జయసింహారెడ్డి, రమేష్ కుమార్, టీపీటీఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బ్రహ్మాచారి, రాఘవేందర్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కుమారస్వామి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వావ్ ..కవలల క్యాట్ వాక్ అదుర్స్ !!



**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** కవల పిల్లలు పుట్టడం అందులోనూ ఇద్దరూ ముచ్చట గొలిపే రీతిలో ఉండడం నిజంగానే అద్భుతం..ఆశ్చర్యకరం. ఇలాంటి వారంతా వందల సంఖ్యలో అది కూడా ఒకే వేదిక మీద కనిపిస్తేనో..! " జుడువ్వా పేరుతో ఆదివారం నాడు సికింద్రాబాద్ బాలంరాయిలోని క్లాసిక్ గార్డెన్స్‌లో ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో రెండు మూడేళ్ల చిన్నారులు మొదలు కొని 60 ఏళ్ల వయస్సు గల కవలలు హాజరై క్యాట్ వాక్ చేస్తూ కనువిందు చేశారు. వీరంతా హైదరాబాద్‌తో పాటు పొరుగు జిల్లాలు అలాగే ఆంధ్రప్రదేశ్ నుండి కూడా వచ్చారు. ముద్దు ముద్దు కవలలను ఒక్క చోటకు చేర్చేందుకే ' జుడువ్వా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఇద్దరిద్దరు ఉన్న కవలలే కాదు.. ముగ్గురు ముగ్గురు ఉన్న కవల జంటలూ హాజరైనారని స్వచ్ఛంద సంస్థ ప్రసిడెంట్ భవేష్ కుమార్ సభ్యులు నవీన్, చంద్రశేఖర్, వెంకటేష్, హరీష్ సలేఖే ,సుదాన్‌వాలు తెలిపారు.

## గండిపేట్ మండలంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

**నార్సింగ్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** గండిపేట మండల పరిధిలోని మూడు ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ముగ్గురు అధ్యాపకులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. కోకాపేట్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్వంత్‌రెడ్డి, హైదర్షాకోట్‌కు చెందిన వి.శ్రీనివాసరావ్, మణికొండ పాఠశాలకు చెందిన రోస్ మేరిలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులకు స్థానిక రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులకు అంకిత భావంతో విద్యాబోధన చేయడం, సమయ పాలనను పాటించడం వల్లనే ఈ అవార్డులు దక్కాయన్నారు.

### గణపతి మండపాలను దర్శించుకున్న విఎస్ఆర్

**చిక్కడపల్లి :** ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గణపతి మండపాలను టిఆర్ఎస్ రాష్ట్ర నేత, జిహెచ్ఎంసి పూర్వ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీనగర్, రామ్‌నగర్, దోమలగూడ తదితర ప్రాంతాలలో సందర్శించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు కల్వగోపి, సిరిగిరి కిరణ్, సిరిగిరి శ్యామ్, కార్తీక్ యాదవ్, శివ, మధు, రంజిత్, అమిత్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణలో మనమంతా భాగస్వాములం అవుదాం : ప్రకాశ్‌గౌడ్ - నార్సింగిలో టిఆర్ఎస్ ర్యాలీ

**నార్సింగి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్న బంగారు తెలంగాణలో మనమంతా భాగస్వాములం అవుదామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గండిపేట్ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వేలాది మంది టీఆర్ఎస్ శ్రేణులు నార్సింగి పుర వీధులలో భారీ ర్యాలీతో బహిరంగ సభా వేదిక వద్దకు తరలి వచ్చారు. నార్సింగి మొత్తం గులాబిమయం అయ్యింది. జై తెలంగాణ... జైజై తెలంగాణ నినాదాలతో దద్దరిల్లిపోయింది. టీఆర్ఎస్ శ్రేణుల జోరు చూస్తుంటే ఎన్నికల రణభేరి మ్రోగిందా అన్నట్లు కనిపించింది. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో వలే భారీ ఊరేగింపు నిర్వహించడంతో నాయకులు, కార్యకర్తల్లో నయా జోష్ వచ్చింది. ఈ సందర్భంగా సభా వేదికపై నుంచి ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ఆరునూరైనా వచ్చే 2023.ఎన్నికల్లో సైతం టీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. ఎన్నికలలో లబ్ది పొందేందుకు ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రయోజనం ఉండదని, ప్రజలంతా టీఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, ఆసరా పింఛన్లు, రైతు బంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్ వంటి సంక్షేమ పతకాలు ప్రతీ ఇంటికి చేరాయని, ప్రజలంతా సీఎం కేసీఆర్ పాలనకే పట్టం కడుతామని బహిరంగంగా ప్రకటిస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 8.వేల కొత్త పింఛన్లు వచ్చాయని, లబ్ధిదారులందరికి ఇస్తున్నామన్నారు. ప్రతీ సంక్షేమ ఫలాన్ని గడప గడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తలారి మల్లేష్ ముదిరా జ్, పి. చంద్రశేఖర్‌రెడ్డి, గొల్ల నాగేష్ యాదవ్, మేకల ప్రవీణ్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు గంగిడి శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, అరుణజ్యోతి పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, పార్టీ శ్రేణుల దృశ్యం

### హిందువుల పండుగలలో వినాయకుని పండుగ ముఖ్యమైంది

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి హాజరై ఆదివారం పూజలు నిర్వహించారు. నగర పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు ఆధ్వర యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళామోర్చ జాతీయ కార్యవర్గసభ్యురాలు డాక్టర్ పద్మ, కార్పొరేటర్లు పద్మ వెంకటరెడ్డి, వై. అమృత, ఉమా రమేశ్ యాదవ్, నందకిషోర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సందీప్, సాయి,కృష్ణగౌడ్, సాధన ఠాకూర్, వనం రమేశ్, సూర్యప్రకాశ్ సింగ్, చిట్టి శ్రీధర్, అజయ్, సందీప్ యాదవ్, వినోద్‌యాదవ్, అవినాష్, ప్రవీణ్‌కుమార్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని పదవులు పొందినా ఆత్మతృప్తి, ఆనందం ఇచ్చేది సాహిత్యమే - డాక్టర్ కె.వి.రమణాచారి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** ఎంత చదివి ఎన్ని పదవులు పొందినా ఆత్మతృప్తి ఆనందం మాత్రం ఇచ్చేది సాహిత్యం, లలిత కళలేనని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ అధినేత డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వంశీ ఆర్ట్ థియేటర్స్, ఇంటర్నేషనల్ స్వర్ణోత్సవాల ను పురస్కరించుకుని వంశీ-శుభోదయం, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి సందర్భంగా ప్రముఖ సంగీత గురువు కె.రామాచారికి 'డాక్టర్ ఎస్.రాధాకృష్ణణ్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం' ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినత కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర యంలోజరిగింది. పురస్కారాన్ని ప్రదానం చేసిన అనంతరం డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా వినయ సంపద కలిగిన రామాచారి లిటిల్ మ్యూజిష్యన్స్ అకాడమి ద్వారా ఎందరో బాలలను సంగీత కళాకారులుగా తీర్చిదిద్దుతు న్నారని కొనియాడారు. రాధాకృష్ణణ్ మహోన్నత పండితులు ఆయన పేరిట పురస్కారాన్ని రామాచారికి బహుకరించడమే సముచిత నిర్ణయం అని అన్నారు. వంశీ రామరాజు స్వాగతం పలకగా తిరుమల గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత నంగునూరి చంద్రశేఖర్, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ప్రముఖ సాహితీవే త్త తూములూరు వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, డాక్టర్ సుధ, శైలజ, రామాచారి సతీమణి సుజాత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి తొలుత బాలలు పాడిన లలిత గీతాలు అందరిని అలరించాయి.



మాచారికి 'డాక్టర్ ఎస్.రాధాకృష్ణణ్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం' అందజేస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి తదితరులు

## అంగరంగవైభవంగా శ్రీరాధాష్టమి వేడుకలు

**నాంపల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** బంజారాహిల్స్‌లోని హరేకృష్ణ స్వర్ణదేవాలయంలో శ్రీకృష్ణ భగవానుని దివ్యసతీమణి రాధారాని ఆవిర్భావ శుభదినాన్ని పురస్కరించి ఆదివారం జరిగిన అంగరంగ వైభవంగా శ్రీ రాధాష్టమి వేడుకలను అధికసంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించి రాధా కృష్ణుల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రాధా గోవిందులకు ప్రత్యేకమైన నూతన వస్త్రాలు, ఆభరణాలు, సువాసన వెదజల్లే రంగురంగుల పూలతో అద్భుతంగా అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనభాగ్యం కలిగించారు. రాత్రి వేదమంత్రాలు, మధురమైన హరిసంకీర్తనల మధ్య అత్యంత పవిత్రమైన 108 కలశ శ్రీరాధాగోవిందులకు పంచామృతం, వివిధరకాల పుష్పాలు, పండ్లరసాలు, అరుదైన మూలికల పొడులు, ప్రత్యేక ఔషధాలు, నవరత్నాలు తదితరాలను సమర్పించి అభిషేకం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కావించారు. అలాగే విశేషంగా తయారుచేయబడ్డ 56 రకాల నైవేద్య వంటకాలు 'చప్పన్ భోగ్' సమర్పించి రాజభోగ హారతి ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ హరేకృష్ణ ఉద్యమ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస ప్రభూజీ మాట్లాడుతూ భాద్రపద శుక్లపక్ష అష్టమినాడు వచ్చే ఈ వేడుకను శ్రీకృష్ణ భక్తులు విశిష్టమైన వేడుకగా జరపడం ఆనవాయితీగా వస్తోందని, సమిష్ట సృష్టికి తల్లి అయిన శ్రీ రాధారాణికి భక్తులు ప్రార్థనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా షోడశోపచారం, శృంగార హారతి, రాజభోగ్ హారతి, సంధ్య హారతి, మహా అభిషేకం, ఊయలసేవ, మహాపల్లకి సేవ, శయన హారతి, ఏకాంతసేవ తదితర మహోన్నత సేవలను శ్రీశ్రీ రాధాగోవిందులకు కన్నులపండువగా నిర్వహించారు.



శ్రీరాధాష్టమి వేడుకల్లో కన్నులపండువ దృశ్యం


**PUBLIC NOTICE**

General Public is hereby informed and notified they my client **Smt. Ganugapati Varalakshmi W/o. Srinivas**, aged 59 years resident of Flat No.202, Amsri Sarvani Apartment, Gowthami Enclave, Kondapur Hyderabad is intending to purchase the property of Plot bearing number 66 (North Part) admeasuring 272.20 Sq.yds in the lay out named as "Golden Doors" being LP No. 01/ORRGC/Plg/HMDA/2017 dated 04-01-2017 situated at Sy.No.182/A,200/A, 201/A,202/A,203/AA,204/AA,209/AA,210/A1/2 11/A at Kardhanoor Village, Patancheru Mandal, Now Sangareddy Dist. Telangana from **Sri Santhosh Babu Bylam, S/o. Sri Narayana Bylam,** resident of H.No.11-107, Shantinagar colony, Patancheru, Sangareddy Dist. Telangana for a valuable sale consideration. Any Person (s) having any right, title, interest in respect thereof, shall intimate their objections along with their documentary Proof to the undersigned within a period of ten days from the date of Publication or otherwise the transaction may be completed at the option of our client. It is to be noted that Objections if any received thereafter shall be deemed to have been waived and will not be entertained thereafter at any cost. The Property is being **bounded by:** North: Plot No.65, South: Plot No.66 (South Part), East: 30" Wide Road, West : Plot No.67.

Request you to do the needful

Sd/- L.Srinivas, Advocate,
Flat No.202, Amsri Sarvani Apartment,
Gowthami Enclave, Kondapur, Hyderabad-500084.
Mobile No.9440834495
E-mail: srinivaslakkaraju2012@gmail.com

**IN THE COURT OF THE HON`BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITAN MAGISTRATE COURT. AT. HAYATHNAGAR**
**I.A.NO. 641 OF 2019 IN O.S.NO. 228 OF 2019**

Between:
**SK.Attaur Rahman** ...Petitioner/Plaintiff
AND
**Bandaru Sudhakar & another** ...Respondents/Defendants

TO,
**Sri. Bandaru Ravindra** S/O. B.Raja Durga Rao, Age 42 years, occ; Business R/O. H.NO.8-95, Pichukavari Street, Pedana, Krishna District, Andhrapradesh-521366 (Respondent NO.2)
Please take notice that the above petitioner/plaintiffs had filed the above I.A.NO. 641 of 2019 under order XXXIX RULE 1 & 2 of C.P.C for interim injunction orders restraining you and Bandaru Sudhakar from interfering with the peaceful possession and enjoyment of the petitioner over the petition schedule property i.e., All that piece and parcel of land bearing Plot NO. 79 admeasuring 200 sq yards in Sy.NO 209, situated at Abdullapur village, and mandal, (previously Hayathangar mandal, Ranga Reddy District, bounded by North: Plot No. 80 , South: Plot NO 78, East: Plot NO. 68 West: 30' Wide Road, and the Hon'ble court was pleased grant ad interim injunction order and I.A.NO. 641 of 2019 is posted on 13-09-2022 at 10-30 a.m., for your appearances. Hence you may appear on 13-09-2022 at 10-30 a.m., personally or through counsel failing which the matter will be decided on merits
(By order of the Hon'ble court)
**Y.AMARENDER REDDY & K.KOTESHWER REDDY ADVOCATES**
Ofifce: Plot No. 94, B.N.Reddy Nager colony, Vanasthalipuram, Ranga Reddy Dist. Ph.No.**9848845566**

**IN THE COURT OF THE HON`BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITAN MAGISTRATE COURT. AT. HAYATHNAGAR**
**O.S.NO. 228 OF 2019**

Between:
**SK.Attaur Rahman** ...Plaintiff
AND
**Bandaru Sudhakar & another** ...Defendants

TO,
**Sri. Bandaru Ravindra** S/O. B.Raja Durga Rao, Age 42 years, occ; Business, R/O. H.NO.8-95, Pichukavari Street, Pedana, Krishna District, Andhrapradesh-521366 (Defendant NO. 2)
Please take notice that the above plaintiffs had filed the above suit for perpetual injunction, perpetually restraining you and Bandaru Sudhakar from interfering with the peaceful possession and enjoyment of the plaintiff over the suit schedule property i.e., All that piece and parcel of land bearing Plot No.79 admeasuring 200 sq yards in Sy.NO 209, situated at Abdullapur village, and mandal, (previously Hayath nagar mandal, Ranga Reddy District, bounded by North: Plot No.80, South: Plot No.78, East: Plot No. 68 West: 30' Wide Road, and the case is posted on 13-09-2022 at 10-30 a.m.,for your appearances. Hence you may appear on 13-09-2022 at 10-30 a.m., personally or through counsel failing which the matter will be decided on merits
(By order of the Hon'ble court)
**Y.AMARENDER REDDY & K.KOTESHWER REDDY ADVOCATES**
Ofifce: Plot No. 94, B.N.Reddy Nager colony, Vanasthalipuram, Ranga Reddy Dist. Ph.No.**9848845566**

**IN THE COURT OF THE HON`BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITAN MAGISTRATE COURT. AT. HAYATHNAGAR**
**I.A.NO. 643 OF 2019 IN O.S.NO. 227 OF 2019**

Between:
**Poshabolha Vanaja** ...Petitioner/Plaintiff
AND
**Bandaru Sudhakar & another** ..Respondents/Defendants

TO,
**1. Sri. Bandaru Ravindra** S/O. B.Raja Durga Rao, Age 42 years, occ; Business, R/O. H.NO.8-95, Pichukavari Street, Pedana, Krishna District, Andhrapradesh-521366 (Respondent NO.2)
**2. Sri. Panyam Siva Ram Reddy,** S/O. P.venkat Reddy, age, 60 years, occ; Business, R/O. Flat NO. 412, Ramakrishna Towers, Yellareddyguda Hyderabad (Respondent No.3)
Please take notice that the above petitioner/plaintiff had filed the above I.A.NO. 643 of 2019 against you under order XXXIX RULE 1 & 2 of C.P.C for interim injunction orders restraining you and Bandaru Sudhakar from interfering with the peaceful possession and enjoyment of the petitioner over the petition schedule property i.e., All that piece and parcel of land bearing Plot NO. 78 admeasuring 200 sq yards in Sy.NO 209, situated at Abdullapur village, and mandal, ( previously Hayathangar mandal, Ranga Reddy District, bounded by North: Plot No. 79 , South: Plot NO 77, East: Plot NO.69 West: 30' Wide Road, and the Hon'ble court was pleased grant ad interim injunction order and I.A.NO. 641 of 2019 is posted on 13-09-2022 at 10-30 a.m., for your appearances. Hence you may appear on 13-09-2022 at 10-30 a.m., personally or through counsel failing which the matter will be decided on merits
(By order of the Hon'ble court)
**Y.AMARENDER REDDY & K.KOTESHWER REDDY ADVOCATES**
Ofifce: Plot No. 94, B.N.Reddy Nager colony, Vanasthalipuram, Ranga Reddy Dist, Ph.No.**9848845566**

**IN THE COURT OF THE HON`BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITAN MAGISTRATE COURT. AT. HAYATHNAGAR**
**O.S.NO. 227 OF 2019**

Between:
**Poshabolha Vanaja** ...Plaintiff
AND
**Bandaru Sudhakar & another** ...Defendants

TO,
**1. Sri. Bandaru Ravindra** S/O. B.Raja Durga Rao, Age 42 years, occ; Business, R/O. H.NO.8-95, Pichukavari Street, Pedana, Krishna District, Andhrapradesh-521366 (Defendant NO. 2)
**2. Sri. Panyam Siva Ram Reddy,** S/O. P.venkat Reddy, age, 60 years, occ; Business, R/O. Flat NO. 412, Ramakrishna Towers, Yellareddyguda Hyderabad (Defendant No.3)
Please take notice that the above plaintiff had filed the above suit for perpetual injunction, against you, perpetually restraining you and Bandaru Sudhakar from interfering with the peaceful possession and enjoyment of the plaintiff over the suit schedule property i.e., All that piece and parcel of land bearing Plot NO. 78 admeasuring 200 sq yards in Sy.NO 209, situated at Abdullapur village, and mandal, (previously Hayathangar mandal, Ranga Reddy District, bounded by North: Plot No. 79 , South: Plot NO 77, East: Plot NO. 69 West: 30' Wide Road, and the case is posted on 13-09-2022 at 10-30 a.m.,for your appearances. Hence you may appear on 13-09-2022 at 10-30 a.m., personally or through counsel failing which the matter will be decided on merits
(By order of the Hon'ble court)
**Y.AMARENDER REDDY & K.KOTESHWER REDDY ADVOCATES**
Ofifce: Plot No. 94, B.N.Reddy Nager colony, Vanasthalipuram, Ranga Reddy Dist, Ph.No.**9848845566**

## ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బస్తీ దవాఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ ప్రజయ్‌నివాస్ ఫేస్1లో నూతనంగా నిర్మించిన బస్తీదవాఖానను కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ వాసులకు ఇబ్బంది కలగకుండా ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్‌గౌడ్, బొగ్గరపు వరుణ్‌చంద్ర, సుందర్‌నారాయణ, తిరుమల్ పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే బేతి



భక్తులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

**నాచారం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** ఓల్డ్ మల్లాపూర్‌లోని యువశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గత 39 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న గణనాథుడిని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. చేవూరి వాస్తు జ్యోతిష్య ఆధ్యాత్మిక నిలయం చేవూరి ఉషశ్రీ ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేవూరి సుదర్శన్‌స్వామి, చేవూరి అరుణ మాట్లాడుతూ అన్ని దానాలకన్న అన్నదానం ఎంతో గొప్పదనే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాన్ని జరిపిస్తున్నామని చెప్పారు. కరోనా కష్ట కాలంలో అన్నదానం, ప్రతి శనివారం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు.

## మండప నిర్వాహకులకు కాషాయ ధ్వజం అందజేత : గణేష్ ఉత్సవ సమితి

**ఉప్పల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వహకులకు కాషాయ ధ్వజం అందజేశారు. ఉత్సవ సమితి కన్వీనర్ గొరిగె వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం పలు మండపాలను సందర్శించి పూజలు నిర్వహించి కాషాయ ధ్వజం అందజేశారు. వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ, మార్నెని ఫణీందర్, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, ఉప్పల్ శాఖ కన్వీనర్ గొరిగె వెంకటేష్, పలువురు గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ గణేశుని దర్శించుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** నగరంలోఅతిపెద్ద గణపతిగా పేరు పొందిన కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ బాలాజీకాలనీలోని గణేష్ మండపాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సందర్శించి గణపతికి పూజలు నిర్వహించారు. 41అడుగుల మట్టివినాయకుని తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నగరంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన పెద్ద వినాయకుని చూసేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. మట్టి గణపతిని ఏర్పాటు చేయడంపట్ల మంత్రి శ్రీనివాస్‌యాదవ్ నిర్వా హకులను అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు సాయి ముదిరాజ్, ప్రవీణ్‌గౌడ్‌లు మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో రోహిత్, వెంకటేష్, శ్రీను, ప్రవీణ్, రమేష్, చింటూ పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్‌లో త్రైత సిద్ధాంత భగవద్గీత పరిచయ ప్రచార కార్యక్రమం

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాల పరిచయ, ప్రచార కార్యక్రమం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ ప్రాంతంలో ఆదివారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా భగవద్గీత పురుషోత్తమ ప్రాప్తి యోగంలోని 16,17 శ్లోకాలలో ముగ్గురు పురుషుల వివరం ఉంది, అదే త్రైత సిద్ధాంతానికి మూలమని తెలిపారు. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు గిరి, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో కార్పొరేటర్ శ్రీవాణి పూజలు

**రామంతాపూర్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఆదివారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. రామంతాపూర్ సుప్రజా బోర్డు, ఐక్యతకాలనీ, ఇందిరానగర్, ఈస్ట్ శ్రీనివాసపురం, వాసవినగర్, జనప్రియ తదితరప్రాంతాల్లోని మండపాల వద్ద ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, రేవు నరసింహ, సంకూరి కుమారస్వామి, వంగాల సంతోష్‌గుప్త, వేముల తిరుపతయ్య, మామిండ్ల సుధాకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ మధు రంజన్ తెలిపారు. ఉప్పల్ హెచ్ఎండిఏ 11కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఉప్పల్ ఐడిఏ ఫీడర్ పరిధిలోని సబ్‌స్టేషన్ ఏర్పాటులో భాగంగా పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## గణపతికి జడ్జి సురేందర్ ప్రత్యేక పూజలు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** కొత్తపేటలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో వరసిద్దివినాయక నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్న మండపాన్ని హైకోర్టు జడ్జి కోస్గి సురేందర్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం స్వామివారి మండపం వద్ద గణపతి, హనుమత్, రుద్రహోమము నిర్వహించి భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, జి.వెంకటేష్‌గుప్తా, తోట శ్రీనివాస్‌యాదవ్, లింగాల నరేందర్‌గౌడ్, కాటా అశోక్‌గౌడ్, బురుగుల రామేశ్వర్‌గౌడ్, తాళ్ల శ్రీశైలంగౌడ్, లింగాల నర్సింగ్‌గౌడ్, శశిధర్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పదవి నుంచి బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డిని తొలగించాలి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** లంక సుబ్రహ్మణ్యంను కిడ్నాప్ చేసిన వ్యవహారంలో గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ప్రధాన నిందితుడిగా అరెస్ట్ అయిన నేపథ్యంలో ఆయనను కార్పొరేటర్ పదవి నుంచి తొలగించాలని గడ్డిఅన్నారం డివిజన్ మాజీకార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, గడ్డిఅన్నారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ డిమాండ్ చేశారు. కిడ్నాప్ వ్యవహారంలో అరెస్టయిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు వివినగర్ నుంచి దిల్సుఖ్నగర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బెదిరింపులకు, కిడ్నాపులకు పాల్పడుతూ రౌడీయిజం చేస్తున్న కార్పొరేటర్‌ని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్‌ముదిరాజ్, రమణారెడ్డి, శైలజ, విజయ, రవీందర్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

## గణపతికి పూజలు చేసిన మల్‌రెడ్డి రామ్‌రెడ్డి



మల్‌రెడ్డి రామ్‌రెడ్డిని సన్మానిస్తున్న వెంకటేష్‌యాదవ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** చైతన్యపురి డివిజన్‌లోని వినాయక మండపాలను ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బద్దుల వెంకటేష్‌యాదవ్, కుట్ల నరసింహయాదవ్, శ్రీపాల్‌రెడ్డి, రమేష్‌నాయక్, గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, పన్యాలజైపాల్‌రెడ్డి, ముస్కు లోకేష్, నారాయణ, వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**చంపాపేట డివిజన్‌లో... సైదాబాద్, ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్‌లోని పలు గణనాథుడి మండపాల వద్ద ఎల్‌బినగర్ కాంగ్రెస్ ఇంఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, నర్సింహయాదవ్, రమేష్ నాయక్, శ్యాంచరణ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, లోకేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడికి లక్ష్మినగర్‌లో సామూహిక హారతి



పూజలు నిర్వహిస్తున్న యాకుత్‌పుర టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మినగర్‌లో అఖిల భారత గో సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, యాకుత్‌పుర నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్న, భాగ్యలక్ష్మి ఆలయం ట్రస్టీ శశికళలు ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక హారతిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గో సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడి మండపం వద్ద అన్నదానం



అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ఐఎస్‌సదన్‌డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి మండపం వద్ద ఆదివారం అన్నదానం చేసిన రాళ్ల శివను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి సన్మానించారు.అంతకుముందు గణనాధుడికి కార్పొరేటర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా గణనాథుడి మండపాల వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమాలు



ఆంధ్రకేసరినగర్‌లో అనాథ విద్యార్థులు దుస్తుల పంపిణీ చేస్తున్న దృశ్యం

**వనస్థలిపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్ ఆంధ్రకేసరి నగర్‌లో ఆంధ్రకేసరి యూత్ అసోసియేషన్ 31వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద ఆదివారం అనాథ విద్యార్థులు దుస్తుల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 5 రోజులుగా మదర్ ల్యాప్, శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం నిర్వహించడంతోపాటు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా విదేశాలలో ఉన్న అసోసియేషన్ యువకులు అక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో డి. రంగారావు, అసోసియేషన్ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, నరేష్, సురేష్‌రెడ్డి, ప్రవీణ్, సాయికమల్, లోకేష్, భార్గవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

**భూ లక్ష్మినగర్‌లో...** హయత్‌నగర్ డివిజన్ భూ లక్ష్మినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వనస్థలిపురం సిఐ సత్యనారాయణ ఆటలపోటీల విజేతలకు, ఇంటర్, 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కాశీపతి, పట్లోళ్ల మాధవరెడ్డి, నాగేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, కృష్ణవేణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

**జనప్రియ హోమ్స్ కాలనీలో...** వనస్థలిపురం డివిజన్ జనప్రియ హోమ్స్‌లో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపాన్ని మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్, వేములయ్యగౌడ్, సంజయ్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌రాజ్, బ్రహ్మచారి, పవన్‌కుమార్‌గుప్త, కె.వెంకట్‌రావు, సుదేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాలకు పెద్ద పీట : మంత్రి సబితా ఇంద్రారెడ్డి




ఆసరా పింఛన్ కార్డులను పంపిణీ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** తెలంగాణలో అభివృద్ధి-సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రాష్ట్ర ప్రజల ఆశీర్వాదమే శ్రీరామ రక్ష అని విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని మల్లాపూర్ వైఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం కొత్తగా ఆసరా పెన్షన్లు మంజూరు అయిన లబ్ధిదారులకు కార్డుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబితారెడ్డి లబ్ధిదారులకు ఆసరా పింఛన్ కార్డులను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని రెండు కళ్ళ లాగా ప్రభుత్వం భావిస్తూ వాటికి ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కోరుకునే సిఎం కెసిఆర్ ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా పథకాలు ఆపకుండా అమలు చేస్తున్నారని వివరించారు. ఈ మేరకు కెసిఆర్‌కు ప్రజల సబితారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెనిగె భారతమ్మ కొమురయ్య యాదవ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్‌రెడ్డి, బొద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్, సూర్ణగంటి అర్జున్, భీమిడి స్వప్న జంగారెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, యాతం పవన్ యాదవ్, సుక్క శివకుమార్, బండారి మనోహర్, లిక్కి మమతాకృష్ణారెడ్డి, రామోజీ అమిత శ్రీశైలంచారి, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, నిమ్మల నరేందర్‌గౌడ్, గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల ద్వారా ప్రజాధనం వృధా: రాజేష్

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** ఉప ఎన్నికల ద్వారా ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు) తెలంగాణ సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎర్ర రాజేష్ ఆందోళన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని కుర్మల్‌గూడలో ఆదివారం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రావుల ఝాన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాలకోసం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి, టిఆర్ఎస్‌లు అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకొని ఉప ఎన్నికల్లో నాటకాలు ఆడుతున్నాయన్నారు. ప్రజల పక్షాన ఉండాల్సిన సిపిఐ, సిపిఎం పార్టీలు టిఆర్ఎస్‌కు కొమ్ము కాస్తుండడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో ఎఐసిటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ బొద్రమోని పురుషోత్తం, మేడ్చల్ జిల్లా ఎఐసిటియు అధ్యక్షుడు కామ్రేడ్ రాంచందర్, మారం రామస్వామి, ఎఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ బొద్రమోని సుజాత, ఎఐసిటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజు, జి.కృష్ణ, కె.చందన్, శశాంక్, ప్రమోద్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, వరద సమస్యలను పరిష్కరించిన సబితారెడ్డికి కాలనీవాసుల సన్మానం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శ్రీధర్ కాలనీలో చాలా సంవత్సరాల నుండి వేధిస్తున్న డ్రైనేజీ, వరద ముంపు సమస్యలను తీర్చడానికి రూ.11 కోట్లను మంజూరు చేయించి నాలా పనులు చేయించిన మంత్రి సబితాఇంద్రారెడ్డిని ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్‌అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డిఆధ్వర్యంలో సబితారెడ్డిని శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇఇ గోపినాథ్, పలువురు కార్పొరేటర్లు, టిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జనప్రియాలో ఘనంగా కుంకుమార్చన

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జనప్రియా మహానగర్ కళావేదిక వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఆదివారం మహిళలు కుంకుమార్చన పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డి.సుజాత గౌడ్ మహిళలతో కలిసి కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరి దేవి, విజయ, కళ్యాణి, మణెమ్మ, సురేఖ, పద్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి: చెరుకుపల్లి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచనదినోత్సవాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా జరపాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిజాం నిరంకుశపాలన, రజాకార్ల దౌర్జన్యాలనుండి తెలంగాణ ప్రజానీకానికి విముక్తి కలిగి 74 సంవత్సరాలు పూర్తవుతున్న సందర భంగా ప్రభుత్వం విమో చనోత్సవాన్ని అధికారికంగా జరపాల్సిన అవసరముందన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే వరకు బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ పూజలు

**రామంతాపూర్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద ఆదివారం మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామంతాపూర్ అరవింద్‌నగర్, గాంధీనగర్, జనప్రియ, శారధనగర్ తదితర ప్రాంతాల్లోని వినాయక మండపాల వద్ద ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ఐకమత్యం, మత సామరస్యాన్ని పెంపొందిస్తాయి: యెల్మేటి



అన్నదానం ప్రారంభిస్తున్న టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఐకమత్యం,మత సామరస్యాన్ని పెంపొందిస్తున్నాయని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. బాలాపూర్‌లోని విశ్వహిందూ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద పన్నాల శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని అదే విధంగా బాలాపూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో విశ్వ హిందూ గణేష్ ఉత్సవ సమితి నాయకులు, గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు రావుల మల్లేష్, ఇక్కె సత్యనారాయణ, ఇక్కె శ్రీశైలం, కొమురయ్య, మహేందర్, శ్రీకాంత్, పలువురు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద నేతల పూజలు

**ఉప్పల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద పలువురు పార్టీ నేతలు ఆదివారం పూజలు నిర్వహించారు. ఉప్పల్‌లో జరిగిన వినాయక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, ఎసిపి నరేష్ రెడ్డి, సిఐ గోవిందరెడ్డి, టిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, సంతోష్‌రెడ్డి, గరిక



ఉప్పల్‌లో వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, ఎసిపి నరేష్‌రెడ్డి తదితరులు

సుధాకర్, రాణిరెడ్డి, చిత్తరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అదే విధంగా రామంతాపూర్‌లోని పలు వినాయక మండపాలను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ సందర్శించి పూజలు నిర్వహించారు. వినాయక ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయన్నారు. టిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి సత్యనగర్‌లో పోగుల దయాకర్‌రెడ్డి,పోగుల ఎల్లారెడ్డి ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పూజలు నిర్వహించారు. ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. టిఆర్ఎస్ నేత మేకల హనుమంతరెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని పూజలు చేశారు. చిలుకానగర్‌లో టిఆర్ఎస్ నేత గుడి మధుసూధన్‌రెడ్డి పలు మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. మల్లికార్జునగర్‌కాలనీలో వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్,అధ్యక్షుడు బాషపల్లి నిరంజన్‌చారి, అన్య బాలకృష్ణ తదితరులు మండపాల వద్ద పూజలు నిర్వహించారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి అధ్యక్షుడు గొరిగె వెంకటేష్, రెవల్లి రాజు తదితరులు మండపాల వద్ద పూజలు నిర్వహించారు.

## ఢిల్లీ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు



ఢిల్లీ బయలుదేరుతున్న దేప భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** ధరల పెరుగుదల కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. నిత్యవసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, పప్పులు, నూనె, జీఎస్టీలపై ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పిలుపుమేరకు ఆదివారం ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే మహెంగాయి పర్ హల్లా బోల్ భారీ బహిరంగ సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దేప భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సామిడి గోపాల్‌రెడ్డి, కృష్ణనాయక్, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, కాకి ఈశ్వర్‌ముదిరాజ్, జంపన్నయాదవ్, సమంతక ప్రభాకర్‌రెడ్డి, జానకిరామ్, బండి మధుసూదన్ రావు, నందిగామ నరసింహ, రియాజ్‌ఖాన్, యూసుఫ్‌కాద్రి, అఫ్జల్, బొక్క భూపాల్‌రెడ్డి, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, మన్న రవికుమార్ ఢిల్లీకి తరలి వెళ్లారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** బాసరలోని ప్రతిష్టత్మక ట్రిపుల్ ఐటికి ఎంపికైన నలుగురు విద్యార్థులకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఘనంగా సన్మానించారు. నాదర్‌గుల్‌లోని బిజెపి కార్యాలయంలో ట్రిపుల్ ఐటికి ఎంపికైన మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన శ్రీనిధి, రామావత్ సాయి కిరణ్, కేతావత్ నరేష్, భరత్ సింహలను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలంగౌడ్, సుదర్శన్ యాదవ్, శ్రవణ్, శ్రీరాములు, అనంతయ్యగౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు : బొంతు



ఉప్పల్‌లో వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మేకల హనుమంతరెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** నగర వ్యాప్తంగా వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా సాగుతున్నాయని, ఉత్సవాలకు ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసినట్లు నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని లక్ష్మారెడ్డికాలనీ, సాయిబాబాకాలనీ, స్వరూప్‌రెడ్డికాలనీ, శాంతినగర్ తదితర ప్రాంతాల్లోని మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మారెడ్డికాలనీలో వినాయక నిమజ్జనోత్సవ వేడుకల్లో పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల హనుమంతరెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, కాయ హనుమంతు, పలువురు కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న చెకొలేకర్ శ్రీనివాస్ తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని టిపిసిసి అధికార ప్రతినిధి చెకొలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మూసారం బాగ్ డివిజన్ బాలదానమ్మ బస్తీలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు సాంప్రదాయాలను ప్రతిబింబించి, మత సామరస్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, ఇస్తారి, పింకి తదితరులు పాల్గొన్నారు.